కర్నూలు | నంద్యాల
వార్త
23 సెప్టెంబర్ 2025 మంగళవారం పేజీలు 4

# శ్రీశైలంలో మొదటిరోజు దసరా మహోత్సవాలు..

**: శైలపుత్రిగా భక్తులకు దర్శనమిచ్చిన భ్రమరాంబికాదేవి**



**శ్రీశైలం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :**
శ్రీశైలంలో దసరా మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి మొదటిరోజులో భాగంగా నేడు శైలపుత్రిగా అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు అమ్మవారి ఆలయ ప్రాంగణం బయట ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై శైలపుత్రి అలంకారంలో ఉన్న అమ్మవారికి పలురకాల పూలతో అలంకరించి బిల్వాదళాలతో శాస్త్రోక్తంగా ఆలయ అర్చకులు,వేదపండితులు వేదమంత్రాలతో మంగళవాయిద్యాల నడుమ సుగంధ ద్రవ్యాలతో ధూపదీప నైవేద్యాలతో పూజించి మంగళ హారతులిచ్చారు శ్రీభ్రమరాంబికాదేవి శైలపుత్రి అలంకారంలో అలానే శ్రీమల్లికార్జునస్వామి అమ్మవారు బృంగివాహనంపై ఆశీనులను చేసి ప్రత్యేక పూజలు చేసి కర్పూరహారతులిచ్చరు అనంతరం వైభవంగా గ్రామోత్సవానికి బయలుదేరగా ఉత్సవమూర్తుల సంప్రదాయ నృత్యం నాట్యల నడుమ శ్రీస్వామి అమ్మవార్లు గ్రామోత్సవంగా విహారించగా గ్రామోత్సవంగా కదలివస్తున్న శ్రీస్వామి అమ్మవారిని భక్తులు దర్శించుకుని కర్పూర నీరాజనాలర్పించారు ఉత్సవ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాసరావు దంపతులు, అధికారుల,పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.


## దసరా నవరాత్రుల తొలి రోజు బాలత్రిపుర అలంకారం ఘనంగా నిర్వహించారు..

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :**
స్థానిక రాఘవేంద్ర నగర్ నందు దసరా నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. తొలి రోజు అమ్మవారిని బాలత్రిపుర అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా విగ్రహ వ్యవస్థాపకుడు బొల్లు వెంకటేశ్వర్లు బొల్లు పార్వతి వార్ల కుమారుడు బొల్లు కిరణ్ కుమార్ , ప్రియాంక మాట్లాడుతూ తొలిసారి దసరా నవరాత్రులు ఉత్సవాలు మా కాలనీ వారి సహకారంతో నిర్వహించినందుకు చాలా సంతోషకరంగా ఉందని వారు పేర్కొన్నారు. పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారి అలంకారాన్ని దర్శించుకున్నారు. పూజా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని, అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రి తొలిరోజు బాలత్రిపుర రూపంలో అలంకరించబడిన అమ్మవారి మహిమను చూసిన భక్తులు భక్తితో తరించారు. పూజ అనంతరం భక్తులు అందరూ భక్తితో కుంకుమార్చన చేశారు ఈ కార్యక్రమంపాల్గొన్నారు మంచికంటి కిరణ్ కుమార్, జానకి ఓంకారప్ప, కొప్పుల రవికుమార్, కొప్పుల ఉమాదేవి, పుష్పావతి సుకన్య, మంచికంటి హరిప్రియ ఊటుకూరు స్వాతి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల నుండి పాజిటివ్ స్పందన రావాలి : జిల్లా కలెక్టర్

**: అర్జీ దారులను పదే పదే తిప్పించుకోవద్దు..**
**: హాస్టల్స్, స్కూల్స్, అంగన్వాడీ కేంద్రాల్లో మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలి**



**కర్నూలు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :**
అర్జీ దారులను పది సార్లు తిప్పించుకోవద్దని, చేయగలిగిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రజల నుండి పాజిటివ్స్ స్పందన వచ్చేలా అధికారులు వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక సంబంధం కాని సమస్యలు, చేయగలిగిన సమస్యల పరిష్కారం లో ఏ మాత్రం జాప్యం చేయకూడదని అధికారులను ఆదేశించారు.. ఎంతో దూరం నుండి వస్తారని, ఒక రోజు కూలీ వదులుకుని వచ్చే వారు ఉంటారు కాబట్టి అధికారులు సమస్యల పరిష్కారం లో శ్రద్ధ చూపించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎక్కువ కేసులు రీ ఓపెన్ అవుతున్నాయని, అర్జీ దారునితో వ్యక్తిగతంగా మాట్లాడితే సమస్య నాణ్యతగా పరిష్కారం అవుతుందని, రీ ఓపెన్ కాదని సూచించారు. ఎప్పటికప్పుడు వచ్చిన అర్జీలను వెంటనే ఓపెన్ చేసి చూడాలని, వచ్చిన అర్జీలను గడువు లోపు నాణ్యతతో పరిష్కరించి ఎండార్స్మెంట్ సంబంధిత అర్జీదారుడుకి అర్థమయ్యే రీతిలో వివరంగా చెప్పాలని సూచించారు. కింద స్థాయి అధికారులకు వదలిపెట్టకుండా, జిల్లా అధికారి స్వయంగా అర్జీ దారులతో మాట్లాడి విషయం వివరిస్తే కేసులు రీఓపెన్ అవ్వవు అని కలెక్టర్ తెలిపారు... వివిధ ప్రభుత్వ సేవలకు సంబంధించి జిల్లాలో ఐవిఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ బాగోలేదని, ఇందులో పురోగతి తీసుకొని రావాలన్నారు.. ప్రజలు సంతృప్తి చెందే విధంగా సర్వీస్ లు బాగా ఇవ్వాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఎక్కడైనా ఏదైనా ఫిర్యాదులు వస్తే వాటిని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. సీఎంఓ, డిప్యూటీ సీఎం, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారి నుండి వచ్చే ఫిర్యాదులను గడువు లోపు పరిష్కరించాలన్నారు... పాఠశాలలో, వసతి గృహాలలో, అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం నాణ్యతతో పెట్టాలన్నారు.. ఏఎన్ఎమ్ లు విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేయడం లాంటివి పక్కాగా జరగాలన్నారు.. వసతి గృహాల డోర్లకి మెష్ లు వేయించాలన్నారు. టాయిలెట్స్ ఏమైనా మరమ్మతులు ఉంటే అందుకు సంబంధించిన ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేసి పంపాలని కలెక్టర్ వసతి గృహాల అధికారులను ఆదేశించారు.. వసతి గృహాల వద్ద ముళ్ళ పొదలు లేకుండా క్లీన్ చేయించాలని కలెక్టర్ డిపిఓ ను ఆదేశించారు. మండల స్పెషల్ అధికారులు గ్రామాలను సందర్శించినప్పుడు అక్కడ ఉన్నటువంటి సమస్యలు ఏ విధంగా పరిష్కరించాలి అనేదానిపైన రెండు రోజులపాటు వర్క్ షాప్ నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు... కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ పథకం కింద ఆర్డబ్ల్యూఎస్ వారు టాయిలెట్ కాంప్లెక్స్ లు నిర్మిస్తున్నారన్నారు.. డిఎంహెచ్ఓ, బీసీ, సోషల్ వెల్ఫేర్, టూరిజం, కార్పొరేషన్ తదితర శాఖలు శానిటరీ కాంప్లెక్స్ లు అవసరం అయితే శుక్రవారం నాటికి ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు.. వివిధ శాఖల అధికారులు ఇంటర్ డిపార్ట్మెంట్ సమస్యలు లేకుండా కో ఆర్డినేషన్ తో పరిష్కరించుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కొండయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పెట్రోలు పోసుకుని.. నిప్పంటించుకోబోయిన కుటుంబసభ్యులు

**– స్పందించిన కలెక్టర్ ఆత్మహత్యాప్రయత్నాన్ని విరమించుకున్న బాధితులు**

**నంద్యాల, సెప్టెంబరు 22, ప్రభాతవార్త ప్రతినిధి:**



జిల్లా కేంద్రమైన నంద్యాల కలెక్టరు కార్యాలయం ఎదుట ఎస్.రంగాపురం గ్రామానికి చెందిన మధు సూదనగౌడ్ సోమవారం తనకు కుటుంబ సభ్యులతో వచ్చి కలెక్టరు కార్యాలయం ఎదుట పెట్రోలు పోసుకుని నిప్పటించుకోబోయారు. నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం ఎస్.రంగాపురం గ్రామానికి చెందిన మధుసూదనగౌడ్‌కు 7.60ఎకరాల భూమి నాలుగు తరాల నుంచి అనుభవంలో ఉంది. ఇటీవల కొందరు దౌర్జన్యంగా తమ పొలంలో రస్తా ఏర్పాటుచేశారని ఈ విష యాన్ని పలుమార్లు బేతంచెర్ల తహశీల్దారు, విఆర్ఓ దృష్టికి తీసుకు వెళ్లినా ప్రయోజనం శూన్యమైందని,కలెక్టరు కార్యాలయం వద్ద కూడ చాలా సార్లు వచ్చి వినతిపత్రం అందించామని ఎలాంటి స్పందన లేదని రోధించారు. దీంతో కుటుంబసభ్యులు మొత్తం పెట్రోలు పోసుకుని నిప్పంటించుకోబోగా అక్కడే ఉన్న పోలీసులు వారిని వారించారు. దీంతో కలెక్టరు తన చాంబరు నుంచి దిగివచ్చి నేను ఉన్నాను, మీరు అధైర్యపడి ఆత్మహత్య చేసు కోవాల్సిన అవసరం లేదని, స్వయంగా వచ్చి మీ పొలాన్ని పరిశీలించి న్యాయం చేస్తానని మాట ఇచ్చి వారిని తీసుకువెళ్లి వారితో పాటు భోజనం చేశారు.



## సమస్యలను సంతృప్తి స్థాయిలో.. పరిష్కరించాలి..!

**- పిజిఆర్ఎస్‌కు 220 దరఖాస్తులు**



**నంద్యాల, సెప్టెంబరు 22, ప్రభాతవార్తన ప్రతినిధి :**
జుప్రజాసమస్యల పరిష్కారవేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి సంతృప్తి స్థాయిలో వేగవంతంగా నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం సోమవారం కలెకరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కారవేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి అనంతరం అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింటు కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుంచి స్వీకరించిన విజ్ఞప్తులను నాణ్యతతో వేగవంతంగా సంతృప్తి స్థాయిలో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఫిర్యాదులు పరిష్కరించడంలో పనితీరును మెరుగుపరుచుకుని జవాబు దారీతనంతో మెరుగైన సేవలను అందించాలన్నారు. ముఖ్య మంత్రి కార్యాలయం నుంచి వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అర్జీదారులకు సరైన రీతిలో ఎండార్స్‌మెంట్ ఇవ్వక పోవడం వల్లే అసంతృప్తి స్థాయి పెరిగి జిల్లా ర్యాంకింగ్‌లో వెనుకబడిపోతున్నామని కలెక్టరు గుర్తుచేస్తూ అంకితభావంతో విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజాసమస్యల ఆడిట్ నిర్వహణ ప్రగతి కూడ సంతృప్తి కరంగా లేదని రెవెన్యూ డివిజనల్ అధికారులు, జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టి కృషి చేయాలని కలెక్టరు ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న రీఓపెన్ దరఖాస్తులన్నీ ఈ వారం క్లియర్ చేయాలని ఆదేశించారు. రెవెన్యూ దరఖాస్తు లపై ఆర్‌డిఓలు, తహశీల్దార్లు ప్రత్యేక శ్రద్ధతీసుకుని పరిష్కరించేందుకు సత్వర చర్యలు తీసు కోవాని కలెక్టర్ ఆదేశించారు. కార్యాలయపు ఫైళ్లన్నీ సంబంధిత అధికారుల ఈసైన్‌తో ఆఫీస్ ద్వారానే సమర్పించాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా ర్యాంకింగ్ కూడ ఈ ఆఫీస్ ఫైళ్లు, సంతృప్తి స్థాయిలో ఫిర్యాదు ల పరిష్కారంపై ఆధార పడి ఉంటుందని కలెక్టర్ సూచించారు. స్వీకరించిన అర్జీలకు సంబంధించి మండలకేంద్రమైన కోవెలకుంట్లకు చెందిన వెంకటేశ్వరరెడ్డి కుందూనది వెళ్లే ప్రాంతంలో నీరు రావడం వల్ల ఖరీఫ్‌లో పంట వేసుకోవడానికి వీలులేకుండ పోయిందని శాశ్వత పరిష్కారం చూపాలని విన్నవించారు. రుద్రవరం మండలం పెద్దకంబలూరు గ్రామానికి చెందిన శ్రీనివాసులు తనకు చెందిన 6.8 ఎకరాల భూమిని ఆన్‌లైన్ చేయాలని అర్జీ అందజేశారు. పగిడ్యాల మండలం రాములపాడు గ్రామానికి చెందిన కె.సుంకమ్మ తనకు చెందిన 1.66ఎకరాల భూమిని ఇతరులు నకిలీ డాక్యుమెంట్లు సృషించి ఆక్రమిం చారని, న్యాయం చేయాలని అర్జీ సమర్పించారు.ఇందులో 220మంది అర్జీదారులు సమస్యల పరిష్కారానికి అర్జీలు సమర్పించగా సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టరు ఆదేశాలు జారీచేశారు.

## మాజీ మంత్రి మాపై నమోదు అయిన కేసు ఎఫ్ఐఆర్ కాపీ చూపించగలరా..!?

**– మాజీ మంత్రి బుగ్గన యూరియా ఆరోపణలపై అసహనం**

**బేతంచెర్ల, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :**
రాష్ట్రంలో యూరియా కొరతపై మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ కొలుములపల్లెలో టిడిపిలోనే రెండువర్గాలు యూరియాను అమ్ముకొని గొడవపడి కేసులు పెట్టుకున్నారని ఆరోపించడంపై సోమవారం మండల టిడిపి నాయకులు పోలూరు రాఘవరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు ఉన్నం చంద్రశేఖర్, షేక్షావలి చౌదరి. నాగరాజులు అసహనం వ్యక్తం చేశారు. వారు విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థికమంత్రిగా పనిచేసిన బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి యూరియా విషయంలో మీరు చేసిన అసత్య ఆరోపణలు నిరూపించుకోవాలన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ప్రతి రైతుకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత మా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డికే దక్కిందన్నారు. కొలుములపల్లెలో 70 టన్నుల యూరియా పక్కదారి పట్టిందని ఆరోపించిన మీరు నిరుపిస్తారా అన్నారు. యూరియా విషయంలో రెండువర్గాలు ఘర్షణపడి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వద్దకు పంచాయితీకోసం వెళ్లితే



అపాయిట్‌మెంట్ ఇవ్వలేదని అనడం మీకు తగదన్నారు. వైసీపీ కార్యకర ్తలే గొడవలు సృష్టించేవిధంగా వ్యవహారించి మీరు అధికారిని అంటున్న ఆమె మీ వైసీపీ కార్యకర్త భార్య కాదా అని వారు ఆరోపించారు. వివరాలు ఏమైనా ఉంటే వాటిని బయటపెట్టాలని ఎలాంటి అధారాలు లేకుండా ఎఫ్ఐఆర్ అయిందని ఆరోపించడం మీస్థాయికి తగదన్నారు. ఇప్పుడైనా మీరు ఎఫ్ఐఆర్ కాఫీ చూపించగలరా అని వారన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎన్ని అక్రమాలు జరిగాయో అంశాల వారిగా చర్చించడానికి తాము సిద్ధమని మీరు ఎక్కడ చెబితే అక్కడికి వచ్చి చర్చిస్తామని అందుకు మీరు సిద్ధమా అని ప్రశ్నించారు. ఇకమీదట మీస్థాయికి తగ్గ ఆరోపణలు అధారాలతో చేయాలని అలా ఏదైనా పొరపాట్లు జరిగి వుంటే సరిదిద్దుకునేందుకు సిద్ధమని హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లోకాకుండా రైతులు, ప్రజల మధ్య ఉండి ప్రతిపక్ష పార్టీగా సలహాలు ఇవ్వాలని హితవు పలికారు. వారితో పాటు పోలూరు శ్రీనివాసరెడ్డి, నంద్యాల మధు, రాంమూర్తి పలువురు రైతులు ఉన్నారు.

# వైకుంఠం కష్టానికి..ఫలితం..!

**: ఆలూరు టిడిపి ఇన్చార్జిగా వైకుంఠం జ్యోతి**
**: ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నియామకం**
**: పార్టీ కార్యకర్తల్లో సంబరాలు..**



**చిప్పగిరి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :**
తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ కోసం పార్టీ అభివృద్ధి కోసం విశేష సేవలందించిన క్రీస్తు శేషులు వైకుంఠం శ్రీరాములు రెండవ కోడలు వైకుంఠం జ్యోతిని ఆలూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా సోమవారం పార్టీ ఆదేశాల మేరకు నియమితులయ్యారు. దీంతో నియోజకవర్గంలోని చిప్పగిరి, ఆలూరు, హాలహర్వి, హొళగుంద, దేవనకొండ, ఆస్పరి, మండలాల్లో వైకుంఠం అభిమానులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున నాలుగు రోడ్ల కూడలిలో బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. వైకుంఠం మరణం వైకుంఠం కుటుంబం పార్టీ కి విశేష సేవలను అందించింది. అయితే ఆలూరు నియోజకవర్గం బీసీ సామాజిక వర్గానికి చెందిన జనాభా ఎక్కువగా ఉండటంతో పార్టీ వారికి టికెట్ టు కేటాయించడంలో సముచిత స్థానం కల్పించ లేకపోయింది. అయినప్పటికీ వైకుంఠం శ్రీరాములు చిన్న కుమారుడు దంపతులు వైకుంఠం శివప్రసాద్ వైకుంఠం జ్యోతి పార్టీ కోసం పార్టీ క్యాడర్ను ఏకతాటిగా నడిపిస్తూ ఆలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం అంచలంచలుగా కృషి చేస్తూ వచ్చారు. దీంతో పార్టీ వారి సేవలను గుర్తించి ఆలూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా వైకుంఠం శ్రీరాములు చిన్న కోడలు వైకుంఠం జ్యోతిని నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించారు. ఈ సందర్భంగా వైకుంఠం దంపతులు శివప్రసాద్ జ్యోతి మాట్లాడుతూ, తాము ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో పార్టీ అభివృద్ధి కోసం పార్టీ ఆదేశాల మేరకు పార్టీ క్యాడర్ను ముందుకు తీసుకెళుతున్నట్లు తెలిపారు. దీంతో వారి సేవలను గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలూరు పగ్గాలను కట్టబెట్టినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఆలూరు నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీలోని కుటుంబ సభ్యులు అంద రినీ కలుపుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా



మన్నారు. చిప్పగిరిలో అంబేద్కర్ కూడలిలో టిడిపి నాయకులు బానసంచ పేల్చి పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. తండ్రి బాటలో తనయుడు క్రీస్తు శేషులు వైకుంఠం శ్రీరాములు కుమారుడు వైకుంఠం శివప్రసాద్ జ్యోతి తండ్రి బాటలో తనయుడు అన్న చందంగా పార్టీకి సేవలు చేసి పార్టీ పూర్వవైభవంలో నడిపిస్తామని ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు వారు విలేకరుల పేర్కొన్నారు. ఆలూరు నియోజకవర్గంలో వైకుంఠం నియామకంతో నూతన ఉత్సవం నెలకొంది. తండ్రికి ఆశయాలను కొనసాగిస్తామని, టిడిపి క్యాడర్ను అభివృద్ధి లో నడిపిస్తామని నియోజకవర్గ ఇన్చార్జిగా నూతనంగా నియమితులైన శివప్రసాద్ జ్యోతి పేర్కొన్నారు. వాల్మీకి టిడిపి చిప్పగిరి మండల సీనియర్ నాయకులు కొండ రామాంజ నేయులు, వైకుంఠం దినేష్, వైకుంఠం వెంకటేశులు, వైకుంఠం ప్రభాకర్ చౌదరి, కొండ చిన్న, అశోక్, గారింటి గోపి, డీలర్ రామయ్య, వేపమాన్ను మల్లయ్య, గోపాల్, కసాపురం ప్రభాకర్, రామచంద్ర, పాల్గొన్నారు.

## స్వస్త్ నారీ సశక్త్ పరివార్.. అభియాన్ పథకం సంజీవిని లాంటిది..

**: ఎంపీ బస్తిపాటి నాగరాజు**

**కర్నూలు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి :**




స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ పథకం మహిళలకు ఆరోగ్య సంజీవిని లాంటిదని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామంలో ఏర్పాటు చేసిన స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ఆరోగ్య శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఎంపీ మాట్లాడుతూ మహిళల ఆరోగ్య రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వైద్య శిబిరాలతో మహిళలకు మరింత ఆరోగ్య రక్షణ కలుగుతుందన్నారు.. ఆరోగ్య శిబిరాల్లో మహిళలకు అధిక రక్త పోటు, డయాబెటీస్, క్యాన్సర్ వంటి వ్యాధుల స్క్రీనింగ్ తో పాటు రక్తహీనత, క్షయ మొదలైన వాటికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు.. ఈ ఆరోగ్య శిబిరాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యాక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## కన్నకొడుకును కడతెరిచిన.. కన్నతల్లి..!

**: కన్నకొడుకును కడతెరిచిన కన్నతల్లి**
**: మోత్కూరు గ్రామంలో దారుణం**
**: మద్యానికి బానిసై ప్రతి రోజు తల్లిని వేదిస్తున్న కొడుకు**
**: కన్న కొడుకును చీరతో ఉరివేసి చంపిన కసాయి తల్లి**
**: హత్య చేసిన తల్లిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**ఆత్మకూరు (వెలుగోడు), సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :**
శ్రీశైలం నియోజకవర్గం వెలుగోడు మండల పరిధిలోని మోత్కూరు గ్రామంలో కన్నకొడుకు సుధాకర్ (36) తల్లి శివమ్మ కడతెరిచిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. వివరాలోకి వెళ్లితే గ్రామంలో మద్యానికి బానిసై ప్రతిరోజు ఆస్థి కోసం తల్లి శివమ్మను వేదిస్తూ గొడవ పడుతూ ఉండేవాడు. తన కొడుకును చీరతో ఉరివేసి హతమార్చి ఆస్థి తగదాలు అని రకరకాలుగా చెబుకుంటున్నారు. పోలీసుల విచారణలో వాస్తవాలు తెలియాల్సి ఉంది. హత్య అనంతరం నింధుతురాలు పోలీసు స్టేషన్‌లో లోంగి పోవడంతో పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలసింది.



## శైలపుత్రిదేవి అలంకరణలో.. శ్రీచౌడేశ్వరీదేవి

**బనగానపల్లె, సెప్టెంబర్ 22, ప్రబాతవార్తః**
మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీచౌడేశ్వరీదేవి అమ్మవారి దేవస్థానంలో దేవి శరన్నవరాత్రులో భాగంగా మొదటిరోజు అమ్మవారిని ప్రాతకాలం నుండే మేలుకొల్పుచేసి అభిషేక నిత్యార్పణ విశేషపూజ కృతువులు చండీపారాయణ నిర్వహించారు యాగశాల నందు ఆలయ వేదపండితుల అర్చకుల ఆధ్వర్యంలో అవాహిత దేవతాపూజలు చండీపారాయణం నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారి ఉత ్సవమూర్తి మొదటి రోజు శైలపుత్రి అలంకారణలో భక్తులకు దర్శనమిచ్చారు. అదేవిధంగా సాయంత్రం ప్రాకార రథోత ్సవం నిర్వహించడం జరిగింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అసిసె ్టంట్ కమిషనర్ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి మరియు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పివి కుమార్‌రెడ్డిలు పర్యవేక్షించారు.



# బన్ని ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి.. జిల్లా కలెక్టర్

**కర్నూలు , సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :**
అక్టోబర్ 2 వ తేదీన జరిగే దేవరగట్టు బన్ని ఉత్సవాలను ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో దేవరగట్టు లో దసరా పండుగ సందర్భంగా జరుపుకునే బన్ని ఉత్సవాల నిర్వహణపై ఎస్పీ విక్రాంత్ పాటిల్ తో కలిసి జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...నెరణికి, నెరణికి తాండ,కొత్తపేట, దేవరగట్టు గ్రామాల ప్రజలు బన్ని ఉత్సవాన్ని ఎలాంటి సమస్యలు రాకుండా పండుగ లాగా జరుపుకోవాలని సూచించారు.. ఎవరూ గాయపడడం కానీ, ఇబ్బంది పడడం కానీ జరగకుండా సంతోషకరమైన వాతావరణంలో ఉత్సవం జరుపుకోవాలని కలెక్టర్ నాలుగు గ్రామాల తరఫు నుంచి హాజరైన సభ్యులకు సూచించారు..ఉత్సవ నిర్వహణకు ప్రభుత్వం తరఫు నుంచి వసతుల కల్పన తదితర అంశాలపై ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నెరణికి, దేవరగట్టు రోడ్ల కు సంబంధించి అవసరమైన చోట ప్యాచ్ వర్క్స్ చేయాలని పంచాయతీ రాజ్ శాఖ, ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు..విద్యుత్ సరఫరా లో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని, జనరేటర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధం, పరిశుభ్రంగా ఉండేలా ఏర్పాట్లను చూసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. గ్రామస్తులు మరియు ఆలయ కమిటీ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు



చేయడం జరుగుతుందని, మీ ద్వారా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం ఇవ్వకుండా ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ... అవసరమైన ప్రదేశాలలో బ్యారికేడింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు.. ఇరుకుగా ఉన్న రోడ్డు పనులు సరి చేయాలని, రోడ్లు చిన్నగా ఉన్నందున లోపలికి వెళ్లేందుకు వీలుగా చిన్నగా ఉండే అగ్ని మాపక యంత్రాలు ఏర్పాటు చేయాలని, ఎక్సైజ్, పోలీస్ శాఖ సమన్వయంతో నాటు సారా, మద్యం నియంత్రించే చర్యలు తీసుకోవాలని సూచించారు. కర్రలకు రింగులు ఉన్న వాటిని ముందుగానే స్వాధీనం చేసుకోవాలని పోలీస్ శాఖ సిబ్బందిని ఆదేశించారు.పాత భవనాలను గుర్తించి, వాటి మీదకు ప్రజలు ఎక్కకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఉత్సవం ప్రశాంతంగా జరిగేలా గ్రామస్థులు సహకరించాలని ఎస్పీ కోరారు. ఉత్సవం పర్యవేక్షణకు తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామని, సీసీ కెమెరాల తో పాటు 10 డ్రోన్ లు ఏర్పాటు చేస్తునారు. సమావేశంలో ఆదోని సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ , డి ఆర్ ఓ వెంకటనారాయణమ్మ , జడ్పీ సీఈవో నాసర రెడ్డి,డి ఎం హెచ్ ఓ శాంతికళ,ఆర్డిఓ భరత్ నాయక్, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్ రెడ్డి , డిపిఓ భాస్కర్, హెచ్ ఎన్ ఎస్ ఎస్, ఇరిగేషన్ ఎస్ ఈ లు, ఆర్ ఎం ఆర్ టి సి, పి డి డ్వామా, డిటిసి, ఆలూరు హోలగుంద తహసీల్దార్ లు, స ఎంపి డిఓ లు, ఫారెస్ట్ ,ట్రాన్స్కో , పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి ఇంజనీర్లు, ఎక్సైజ్ అధికారులు ,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరులో ప్రైవేట్ డిగ్రీ కళాశాలల బంద్.

**రియంబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలి.**




**ఎమ్మిగనూరు. సెప్టెంబర్ 22ప్రభాతవార్త:**
ఎమ్మిగనూరు నియోజకవర్గం లోని స్థానిక , డిగ్రీ కళాశాలలో ఫీజు రీయింబర్స్మెంట్ బాకీలను వెంటనే చెల్లించాలని నిరసన కార్యక్రమాని సోమవారం ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు బంద్ చేశారు. ఈ సందర్భంగా రావూస్ డిగ్రీ కళాశాల సీఈవో తిరుమల రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు దాదాపు రూ.6,400 కోట్లు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత 16 నెలలుగా ఆరు విడుతల (ళి గి నీ ) ట్యూషన్ ఫీజ్ రివెంబర్స్మెంట్ నిధులు, ఇప్పుడు 7వ విడత నిధులు కూడా రావాల్సి ఉన్నాయి ఈ ఆలస్యానికి కారణంగా డిగ్రీ కళాశాలలో మోలిక వసతులు నిర్వహించలేక అనేక సంక్షోభాలకు గురవుతున్నామన్నారు. కావున ట్యూషన్ ఫీజు నిధులు వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేట్ డిగ్రీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ పిలుపుమేరకు మా కళాశాలకు బందుకు పిలుపునివ్వడం జరిగింది. ఫీజు రీయింబర్స్మెంట్ సకాలంలో ఇవ్వకపోతే కళాశాలలు ఏలా నడపాలని అన్నారు. ఇందుకు నిరసనగా ప్రైవేట్ డిగ్రీ కళాశాలలను బంద్ చేశామన్నారు.

## పసుపు, కుంకుమ అలంకరణలో శ్రీ వాసవీమాత

**– అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసిన ఆర్యవైశ్యులు, భక్తులు**

**ఆదోనిలీగల్, సెప్టెంబరు22, ప్రభాతవార్త;**



ఆదోని పట్టణంలోని నగరేశ్వరస్వామి ఆలయంలో కొలువైన శ్రీ వాసవీమాత శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా సోమవారం మొదటిరోజు పసుపు, కుంకుమ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మిరియాల రాంప్రసాద్, కార్యదర్శి బింగి సూర్యమనోహరరావు, కోశాధికారి జె.పి.వాసు, ఉపాధ్యక్షులు, సంఘం సభ్యులు, మహిళా మండలి అధ్యక్షులు వి.త్రివేణి, కార్యదర్శి బూదురి సంగీత, కోశాధికారి ప్రతాప్, హిమబిందు, మహిళా మండలి సభ్యులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శరన్నవ రాత్రోత్సవాల్లో భాగంగా 9 రోజులపాటు అమ్మవారు భక్తులకు వివిధ రూపాల్లో దర్శనమిస్తారని చెప్పారు.

## వివాహిత అదృశ్యమై కేసు నమోదు



**మహానంది, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** మహానంది మండలం తమడపల్లె గ్రామానికి చెందిన వివాహిత ఐజ నాగలక్ష్మమ్మ (44) కనిపించడం లేదని ఆమె భర్త లక్ష్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 20న సాయంత్రం 4 గంటలకు ఇంట్లో ఏవరికి చెప్పకుండా వెళ్లిపోయిందన్నారు. ఇంతవరకు తిరిగి రాలేదని భర్త ఫిర్యాదుచేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. అసూకి తెలిసిన వారు ఎస్ఐ నం.9121101093కు సమాచారం ఇవ్వాలన్నారు.

## శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో ప్రారంభమైన నవరాత్రోత్సవాలు

**– ఘట స్థాపన పూజతో ప్రారంభించిన పీఠాధిపతి సుబుదేంద్రతీర్థులు**

**మంత్రాలయం, సెప్టెంబరు22, ప్రభాతవార్త;**



ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో ఘట స్థాపన పూజతో సోమవారం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థస్వామిజీ నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ వేడుకలో ఎస్‌జీఎస్ విద్యాపీఠం పండితులు, విద్యార్థులు వేద మంత్రాలు, దుర్గాసూక్తం జపించారు. అనంతరం మంచాలమ్మ సన్నిధానాన్ని సందర్శించి మంచాలమ్మదేవికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

## పాముకాటుతో మహిళ మృతి

**బనగానపల్లె, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని యనకండ్ల గ్రామానికి చెందిన ఈడిగె రమాదేవి (35) పాముకాటుతో మృతిచెందినట్లు నందివర్గం ఎస్ఐ బిటి వెంకటయ్య సోమవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు యనకండ్ల గ్రామానికి చెందిన రమాదేవి అదే గ్రామానికి చెందిన్న గొల్ల సుబ్బరాయుడు మండలంలోని కైప గ్రామపొలాల్లో గుత్తకు తీసుకొని వేసిన మినుము పంటలో కలుపుతీయడానికి కూలిపనికి వెళ్లి పనిచేస్తుండగా సుమారు మధ్యాహ్నం ఆమె ఎడమకాలికి పాము కాటువేయగా చికిత్స కొరకు బనగానపల్లె ఏరియా అసుపత్రికి తరలించగా కొలుకోలేక మృతిచెందినట్లు ఎస్ఐ తెలిపారు. ఈవిషయంపై మృతురాలి రమాదేవి తమ్ముడు ఈడిగె హరిష్‌గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున న్నట్లు నందివర్గం ఎస్ఐ తెలిపారు.

## శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవి అలంకారంలో అమ్మవారు

**వెల్దుర్తి,సెప్టెంబర్22,ప్రభాతవార్త :**



వెల్దుర్తి పట ్టణంలోని అమ్మవారిశాలలో సోమవారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శన మిచ్చారు.అపధర్మ అధ్యక్షులు సముద్రాల శ్రీరాములు, ఆర్యవైశ్యసంఘం,కార్యవర్గసభ్యుల ఆధ్వర్యంలో శరన్నవరాత్రులు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 22 నుంచి అక్టోబర్ 3వ తేది వరకు ఈ ఉత్సవాలు నిర్వహిస్తు న్నామన్నారు.అర్చకులు వై.విశ్వనాథశర్మ అర్చకత ్వమున అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.పూలతో అలంకరించారు.అమ్మవారికి తిరివీధి రాంప్రసాద్,తిరివీధి వంశీధర్,మోచర్ల అనంతయ్య, కుమారులు, మాడిశెట్టి లక్ష్మీదేవమ్మ కుమారుడు మాడిశెట్టి రాఘవేంద్ర,మోచర్ల చంద్రశేఖర్,మోచర్ల వెంకటరమణయ్య,కుమారులు అర్చనసేవాభక్తులుగా ఉన్నారు. ఒంగోలు సాయిప్రసాద్, తిరివీధి లక్ష్మణస్వామి విందు దాతలుగా వ్యవహారించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం జిల్లా నాయకులు తిరివీధి రమేష్(టివిఎస్),ఆర్యవైశ్యసంఘం జనరల్ సెక్రటరీ ఒంగోలుసాయిప్రసాద్, ఏ.కిరణ్, ఏ.కళ్యాణ్, వేములశేషు, ఓ.శ్రీధర్, సంపత్,సి.కార్తీక్,కొట్రాకాంత్,అమ్మవారిశాలశీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన అమ్మవార్ల శరన్నవరాత్రుల ఉత్సవాలు

**కోడుమూరు,సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :**



కోడుమూరు పట్టణంలో పలుచోట్ల వెలసిన అమ్మవార్ల దేవాలయాలల్లో సోమవారం అమ్మవార్ల శరన్నవ రాత్రుల ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానిక శ్రీవల్లెలాంబదేవి సన్నిధి, శ్రీవాసవీకన్యాకాపరమేశ్వరీ దేవీ ఆలయం, శ్రీరాములదేవాలయం, శ్రీతుల్జాభవాని, శ్రీరాములమ్మ,శ్రీకాలమ్మ దేవాలయాలల్లో వెలసిన అమ్మవార్ల నవరాత్రుల ఉత్సవాలను ఆయా దేవాలయాల కమిటి నిర్వాహకులు ఘనంగా ప్రారంభించారు. ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా దసర పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కమిటి నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు. తొమ్మిది రోజుల పాటు సాగే ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేశారు. ప్రతి రోజు ఉత్సవాల సందర్భంగా అమ్మవార్లను వివిధ రూపాలల్లో భక్తులకు అమ్మవారు దర్శనిమిస్తారు. ప్రతి రోజు ఉదయం నుంచి రాత్రి వరకు ఉత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఉత్సవాల సందర్భంగా నిర్వాహకులు అన్ని చోట్ల భక్తులకు అన్నదాన వితరణ నిర్వహిస్తున్నారు. అదే విధంగా రాత్రి సమయంలో అమ్మవారి భక్తి పాటలతో భక్తులను ఆకట్టుకుంటున్నారు. స్థానిక కాలమ్మ సన్నిధిలో మొదటి రోజున సాగిన అమ్మవార్ల ఉత్సవ వేడుకల్లో ఆలయ నిర్వాహకులు వెంకటస్వామి ఆచారి, ఆదే విధంగా స్థానిక శ్రీ వల్లెలాంబ దేవి ఆలయంలో కూడా ఉత్సవేడుకలు చూడముచ్చటగా ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమంలో శ్రీ వల్లెలాంబదేవి ఆలయ కమిటి నిర్వాహకులు బరుసు రఘునాథ్‌రెడ్డి,రమేష్‌నాయుడు,శ్రీను,సాలప్పలు పాల్గొన్నారు. మొదటి రోజు నుంచే అమ్మవార్లను దర్శించేందుకు భక్తులు భారీగా తరలొచ్చారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరు ముద్దాయలకు

**: రూ.10వేల జరిమానా –రుద్రవరం ఎస్ఐ మహమ్మద్‌రఫీ**

**రుద్రవరం, సెప్టెంబరు 22, ప్రభాతవార్త :**



రుద్రవరం మండలపరిధిలోని టి.లింగందిన్నె గ్రామానికి చెందిన మందలూరునాగశేషు, ఆర్.నాగులవరం గ్రామానికి చెందిన పి.మునిస్వాములకు డ్రంక్అండ్ డ్రైవ్ కేసులో ఆళ్లగడ్డ జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ సోమవారం ఒక్కొక్కరికి రూ.10వేల జరిమానా విధించినట్లు రుద్రవరం ఎస్ఐ మహమ్మద్‌రఫీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాల బారిన పడే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. ఫలితంగా తీవ్రమైన గాయాలు, కొన్నిసందర్భాల్లో ప్రాణాలు కోల్పోవచ్చునన్నారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే పోలీసు వారు డ్రంక్ అండ్ డ్రైవింగ్ టెస్ట్‌లు నిర్వహించి కేసులు నమోదు కఠినచర్యలు తీసుకుంటారని హెచ్చరించారు.

## రైతు సేవాల కేంద్రాల్లో 200 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో

**వెలుగోడు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**
వెలుగోడు మండలంలోని అన్ని గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలకు మరియు సొసైటిల్లో 200 మెట్రిక్ టన్నుల యరియా అందుబాటులో ఉందని వ్యవసాయ అధికారిని స్వాతి తెలిపారు. రైతులందరు వారి వారి గ్రామాల పరిధిలోని రైతు సేవాకేంద్రాల్లో వ్యవసాయ సహాయకుల వద్ద మీయొక్క అధార్, పాస్ పుస్తకాలు ఇచ్చి టోకెన్ సిస్టం ద్వారా యూరియా తీసుకోవాల్సిందిగా తెలిపారు. రైతులందరు వ్యవసాయ సిబ్బందికి సహకరించి రెవిన్యూ, పోలీస్ సూచనలు, సలహాలు పాటిస్తు యూరియా తీసుకెళ్లాలన్నారు. రైతులు కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఓటరు జాబితాను పకడ్బందిగా నిర్వహించండి



**ఉయ్యాలవాడ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**
ఉయ ్యలవాడ మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ఓటరు జాబితాను పకడ్భందిగా నిర్వహించాలని తహశీల్దార్ ప్రసాద్ బాబు తెలిపారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ 2002 నుంచి 2025 వరకు గల ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని అందులో ఏవైనా మార్పులు, చేర్పులుంటే సరిచూసుకోవాలని కొత్తగా యువత ఏవరైనా ఓటరుగా నమోదుచేసుకుంటే వాటిని పరిశీలించాలన్నారు. గతంలో ఒక వార్డులోఉండే వారు వేరేవార్డులోకి మారిన వారిని పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఓటు హక్కు ప్రతిపౌరుడు వినియోగించుకోవాలని ఓటుపై ప్రతిపౌరుడికి అర్థమయ్యేలా చూసుకునే బాధ్యత విఆర్ఓలకు ఉందన్నారు. ఈకార్యక్రమంలో విఆర్వోలు ఎఫ్ఓలు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు హనుమప్ప మృతి

**– బాధితా కుటుంబాన్ని పరామర్శించిన ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి**



**దేవనకొండ, సెప్టెంబరు22, ప్రభాతవార్త;** మండలంలోని బుర్రకుట గ్రామంలో వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు హనుమప్ప అనారోగ్యంతో సోమవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి గ్రామానికి చేరుకుని బాధితా కుటుంబ సభ్యులను పరామర్శించారు. హనుమప్ప మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ కార్యక్రమాల్లో హనుమప్ప చురుగ్గా పాల్గొనేవాడని, ఆయన మృతి బాధాకరమని వాపోయారు. నివాళులు అర్పించిన వారిలో జెడ్పీటీసీ కిట్టు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## నష్టపరిహారం ఇవ్వాలని వినతి పత్రం



**కర్నూలు సెప్టెంబర్ 22 ప్రభాతవార్త ప్రతినిధి :**
ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఖరీఫ్ లో అధిక వర్షాల వల్ల నష్టపోయిన పంటలన్నింటికీ ఎకరాకు 50 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ జిల్లా కలెక్టర్ శ్రీమతి సిరి మేడం గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన గౌడ్ సిపిఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి రైతు సంఘం సహాయ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావు గారు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం జిల్లా కార్యదర్శి పంపన గౌడ్ లు మాట్లాడుతూ 2025 ఖరీఫ్ లో ముందుగానే వర్షాలు రావడం వలన రైతులు ఉల్లి టమోటా ప్రతి మిర్చి వరి కంది కొర్ర సజ్జ మొక్కజొన్న వేరుశనగ తదితర పంటలు వేసుకోవడం జరిగిందని పంట చేతికి వచ్చిన టైంలో మార్కెట్లో గిట్టుబాటు ధరలు లేక పంట పొలాల్లో రోడ్ల మీద ఉల్లి టమోటా ను వదిలివేయడం జరిగింది ఈ విధంగా జరగడం వలన రైతులు పూర్తిగా తమ పంటను నష్టపోవలసి వచ్చింది అందువలన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 20 నుండి 21 వరకు కర్నూలు జిల్లాలో 15 మండలాల్లో పంటల పరిశీలన కార్యక్రమం చేపట్టాం కూటమి ప్రభుత్వం క్వింటానికి 1200 రూపాయలు ప్రకారం కొనుగోలు చేసిన రైతులకు లాభం లేకుండా పోయిందని హెక్టారకు50 వేల రూపాయలు ప్రకారం నష్టపరిహారం ఇస్తామని చెప్పడం జరిగింది అయినా కూడా అది ఏమాత్రం సరిపోవడం లేదని పంటలకు పెట్టిన పెట్టుబడి ఖర్చు ఎకరాకు లక్ష రూపాయల వరకు అయ్యింది కాబట్టి ఎకరాకు 50 వేల రూపాయలు వరకు పంట నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు అదేవిధంగా ఖరీఫ్ లో వేసుకున్న పంటలు ప్రతి కంది ఆముదము సజ్జ కొర్ర రాగి మొక్కజొన్న తదితర పంటలకు కూడా నష్టపరిహారం ఎకరాకు 50 వేల రూపాయలు ప్రకారం ఇవ్వాలని చెప్పాము మార్కెట్లో పెట్టిన పెట్టుబడి ఖర్చులకు అనుగుణంగా గిట్టుబాటు ధరలు క్వింటానికి ఉల్లికి 3000 రూపాయలు టమోటా కేజీ 20 రూపాయలు మాదిరి పత్తి క్వింటానికి పదివేల రూపాయలు కంది పంటకు పదివేల రూపాయలు సజ్జ కొర్ర మొక్కజొన్న రాగి తదితర పంటలకు 4000 రూపాయలు వేరుశనగ పంట కు 9000 రూపాయలు గిట్టుబాటు ధరలు కల్పించేటట్లు చర్యలు చేపట్టాలని కలెక్టర్ గారికి విన్నవించారు ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు ప్రజానాట్యమండలి నాగరాజు అన్వర్ రైతు సంఘం నాయకులు పెద్దటేకూరుపుల్లన్న దొడ్డిపాడు భాష రబియా మాధవి కృష్ణనాయక్ తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ వైర్లు తగిలి వ్యక్తి మృతి

**హోళగుంద సెప్టెంబర్ 22ప్రభాతవార్త :**



హుళగుంద మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో మాల మారేన్న 39 అనే వ్యక్తికి విద్యుత్ వైర్ తగిలి మృతి చెందిన సంఘటన సోమవారం లింగంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది స్థానికులు కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల మేరకు లింగంపల్లి గ్రామానికి మాల మారెన్న కూలి పని చేసుకుంటూ తన కుటుంబాన్ని పోషించేవాడని అదే గ్రామానికి చెందిన ఈడిగ ఈరన్న కూలి పని నిమిత్తం మాల మారెన్న పత్తి సంచులు దింపేందుకు పిలిచారని ట్రాక్టర్ లో ఉన్న పత్తి సంచులను దింపుతున్న సమయంలో పైన విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే కుప్పకూలిపోవడంతో స్థానికులు గమనించి వెంటనే ఆదోని ప్రభుత్వాసుపత్రికి తరలించగా వైద్యులు చూసి అప్పుడే మారన్న మృతి చెందినట్లు తెలిపారు మృతుడికి భార్య ఇద్దరు సంతామన్నారు మాల మారన్న కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**దేవనకొండ, సెప్టెంబరు22, ప్రభాతవార్త;**



మండలంలోని తెర్నెకల్ గ్రామంలోని హంద్రీనీవా బ్రిడ్జి వద్ద సోమవారం గుర్తు తెలియని మగ మృతదేహం లభ్యమయ్యింది. అటుగా వెళ్తున్న వారు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. మృతుడి వయస్సు 30 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉంటుందని, బ్లూ కలర్ రంగు నైట్ ప్యాంట్, ఆరెంజ్ కలర్ ఫుల్ షర్ట్, నషం కలర్ ఫుల్ డ్రాయర్ వేసుకున్నాడని సీఐ వంశీనాథ్ తెలిపారు. మృతుడి వివరాలు తెలిసిన వారు 9121101132 నంబర్‌ను సంప్రదించాలన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.


## ప్రభుత్వం నిర్దేశించిన సూచనల మేరకు రిజస్ట్రేషన్లు చేస్తాం



**కోడుమూరు,సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :**
ప్రభుత్వం నిర్దేశించిన సూచనల మేరకే తాము రిజిస్ట్రేషన్ల ప్రక్రియను సాగిస్తామని కోడుమూరు రిజిస్ట్రార్ తేజోవతి అన్నారు. సోమవారం ఇక్కడి డాక్యుమెంట్‌రైటర్లు తలపెట్టిన నిరసన కార్యక్రమంపై ఆమె స్పందించారు. రిజిస్ట్రేషన్ కోసం వచ్చే వారి ఆస్తులకు సంబంధించిన ఏ దస్తావేజ్‌లోనూ ఎలాంటి లోపాలుండరాదన్నారు. కొనుగోలైన,అమ్మకాలైన వాటికి సంబంధించిన రిజిస్ట్రేషన్లకు అవసరమైన దస్తావేజులన్నీ సక్రమంగా ఉండాలన్నారు. పొలాలు,ఇండ్లు,ప్లాట్లు తదితర ఎలాంటి ఆస్తి పరమైన రిజిస్ట్రేషన్ల విషయంపై తాను ప్రభుత్వ సూచనలను తూచ తప్పనన్నారు. ప్రభుత్వం ఆదేశించిన ఉత్తర్వల ప్రకారం రిజిస్ట్రేషన్లను కొనసాగిస్తానని, వాటికి అవసరమయ్యే దస్తావేజులు సరిగాలేకుంటే వాటికి జరిగే కాలయాపనకు తాను బాధ్యతకాదన్నారు.

## ఉల్లి రైతులను ఆదుకునేందుకు ముందుకొచ్చిన టీడీపీ ప్రభుత్వం

**– మంత్రాలయం సొసైటీ ఛైర్మన్ ఎన్.రామకృష్ణారెడ్డి**



**మంత్రాలయం, సెప్టెంబరు22, ప్రభాతవార్త;** ఉల్లి రైతులను ఆదుకోవడానికి, రైతుల సంక్షేమానికి టీడీపీ కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని మంత్రాలయం సొసైటీ ఛైర్మన్ ఎన్.రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి ఆదేశాల మేరకు ఆయన సోమవారం రైతులు, పార్టీ నాయకులతో కలిసి సీఎం చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మంత్రాలయం సొసైటీ ఛైర్మన్ ఎన్.రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎల్లప్పుడూ రైతుల పక్షపాతి, గిట్టుబాటు ధర లేక నష్టపోతున్న రైతన్నల కష్టాలను చూడలేక ఉల్లి పండించిన ప్రతిరైతుకు హెక్టారుకు రూ.50 వేలు ఇస్తామని సీఎం చంద్రబాబునాయుడు ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. ఉల్లి రైతులు పంటను సాగుచేసి నష్టపోయిన విషయాన్ని గుర్తించిన సీఎం చంద్రబాబునాయుడు వారిని ఆదుకునేందుకు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. సీఎం ఉల్లి రైతుల కోసం రూ.100 కోట్లు వెచ్చించి సాయం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అలాగే రైతు శ్రేయస్సుకై ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పథకాల్లో అన్నదాత సుఖీభవ పథకం రూ.20 వేలు ఇస్తామని చెప్పడం జరిగిందని, దీని ద్వారా ఒక్కో రైతుకు రూ.7 వేలు అందించారన్నారు. సీఎం చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. ప్రజలు మెచ్చిన నాయకుడు చంద్రబాబునాయుడు అని చెప్పారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయ మండలాధ్యక్షులు గోపాల్‌రెడ్డి, పెద్దకడబూరు మండలాధ్యక్షులు బసలదొడ్డి ఈరన్న, మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య, జిల్లా కబడ్డీ ఛైర్మన్ చావిడి వెంకటేష్, సొసైటీ డైరెక్టర్ లక్ష్మయ్య, పవన్‌కుమార్, వగరూరు గోపాల్, వీరేష్, వేమిరెడ్డి, సొలాహళ్లి శివరాముడు, కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

- ప్రత్యేక అలంకరణలో శ్రీమత్ వాసవీ కన్యకా పరమేశ్వరి
- పెద్ద ఎత్తున పాల్గొన్న ఆర్యవైశ్య సోదర, సోదరీమణులు





**గడివేముల, సెప్టెంబరు22, ప్రభాతవార్త;**
మండలకేంద్రమైన గడివేములలో వెలిసిన వాసవీ కన్యకా పరమేశ్వరిమాత ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఆలయ అర్చకులు వసంతలక్ష్మి, గడివేముల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బొంతల మధుసూదనగుప్త, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సోదర, సోదరీమణుల సమక్షంలో దసరా శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా సోమవారంనాడు పతాక ఆవిష్కరణ కార్యక్రమంతో కార్యక్రమాలను ప్రారంభించారు. అశ్వయుజ శుద్ధ పాడ్యమి ఉత్తర నక్షత్రం నందు సోమవారంరోజున ఉదయం శ్రీమత్ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం, షోడా పచారములు నిర్వహించి కలశ స్థాపన గావించారు. శ్రీమత్ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని ప్రత్యేకంగా పూలతో అలంకరించి, ఆర్యవైశ్య సోదరీమణులచే వాసవీమాతకు కుంకుమార్చన, మహామంగళహారతి, అనంతరం తీర్థప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో ఆర్యవైశ్య సోదర, సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆరోగ్యశిబిరంలో 203మందికి వైద్యపరీక్షలు



**రుద్రవరం, సెప్టెంబరు 22, ప్రభాతవార్త**
మండలంలోని నరసాపుర గ్రామ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో స్వస్తనారి ససక్త్ పరివార్ అభియాన్ ఆరోగ్యశిబిరం నందు 165మంది మహిళలకు, 36మంది పురుషులతో కలిపి మొత్తం 203 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు.బాలికలు 25, గర్భవతులకు మార్‌తో మిషనరీస్ చారిటబుల్ సొసైటీ వారు గర్భిణీలకు, టిబిరోగులకు ఫుడ్‌పాకెట్లు అందించారు.క్యాన్సర్ అనుమానిత కేసులు ఎవి నమోదు కాలదేదని వైద్యులు తెలిపారు. పిఎంఎంవివై కేసు2, పిఎంజెఎవై 6ను నమోదు చేశారు. వాక్సినేషన్ 2డోసెస్, గర్భవతికి ఒకరికి టి వాక్సినేషన్ చేశారు. నరసాపురం వైద్యాధికారులు డి.బాబు, యం.జయలక్ష్మిలు శిబిరాన్ని నిర్వహించారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.సుదర్శన్ శిబిరాన్ని తనిఖీ చేశారు.

## కలశస్థాపనతో ప్రారంభమైన నవరాత్రి ఉత్సవాలు

-కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పార్వతమ్మ పూజలు



**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 22,ప్రభాతవార్తః**
ఆళ్లగడ్డ పట్టణ విశ్వరూపనగర్‌లోని కాళిమాత ఆలయంలో దేవిశరన్నవరాత్రుల ఉత్సవాలు శనివారం కలశస్థాపనతో ఘనంగా ప్రారంభమయ్యారు. ఉత్సవాల ప్రారంభంలో భాగంగా అమ్మవారికి కలశంలోని ఆవాహనచేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవిశరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని కాళిమాత ఆలయానికి రాష్ట్ర విశ్వబ్రహ్మణ సంఘం కార్పొరేషన్ చైర్మన్ పార్వతమ్మ హాజరుకాగ ఆలయ ప్రధాన అర్చకులు చంద్రశేఖర్ ఆచారి, ఆలయ కమిటీ అధ్యక్షులు దురగడ్డ రవీంద్రాచారి, సావిత్రి దంపతులు, అర్చకులు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో అమ్మవారికి విశేషపూజలు నిర్వహించారు.అనంతరం రాష్ట్ర విశబ్రహ్మణ సంఘం చైర మ్‌న్ ఆలయ కమిటీ ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కడప జిల్లా విశ్వబ్రహ్మణ అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టరు వి శ్రీనివాసులు ఆచారి, ఆళ్లగడ్డ తాలూకలోని వివిధ విశ్వబ్రహ్మణ సంఘాల అధ్యక్షులు, కడప, కర్నూలు జిల్లా విశ్వబ్రహ్మణ సంఘ నాయకులు రామాచారి, గోపాలచారి, రవికుమార్ ఆచారి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పిచ్చికుక్కదాడిలో 7 మందికి తీవ్రగాయాలు

**పాములపాడు రూరల్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్తః**
పాములపాడు మండలంలోని చెలిమిల్ల గ్రామంలో సోమవారం ఉదయం 7 మందిపై పిచ్చికుక్కదాడిచేయడంతో తీవ్రగాయాలపాలయ్యారు. 7 సంవత ్సరాల బాబు లియోవార్డ్, లక్ష్మయ్య, అశోక్‌కుమార్, అయ్యమ్మ, సుబ్బమ్మలతో మరో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. గాయపడిన వారు ఆత్మకూరు ప్రభుత్వ వైద ్యశాలలో చికిత్స పొందారు. పిచ్చికుక్కదాడితో ప్రజలు ఒక్కసారిగా భయాభ్రాంతులకు గురయ్యారు.

## నేలబెలుంలో శరన్నవరాత్రుల పూజలు ప్రారంభం

**కొలిమిగుండ్ల, సెప్టెంబర్ 22, ప్రభాతవార్తః**
కొలిమిగుండ్ల మండల పరిధిలోని బందార్లపల్లె సమీపంలో ప్రసిద్దిగాంచిన నేలబెలుం శ్రీభ్రమరాంభ సమేత మల్లేశ్వరస్వామి ఆలయంలో దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు నేటి నుండి ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఉత్సవాల సందర ్భంగా మలే ్లశ్వరస్వామి శ్రీభ్రమరాంభదేవికి అభిషేకాలు, అర్చనలు రవిస్వామి ఆధ్వర ్యంలో భక్తులు నిర్వహించారు. నంద్యాల అనంతపురం జిల్లా సరిహద్దుల్లో గల ఈ ఆలయం భక్తుల పూజలు అందుకుంటుందని దసరా పండుగ వరకు ప్రతిరోజు ప్రత్యేక పూజలు మరియు నైవేద్యం నివేదనతో జరుగుతాయని ఆలయ కమిటీ పెద్దలు తెలిపారు. నేలబెలుంలో ఉత్సవశోభ సంతరించుకుంది.

## భవనాశి పరివాహక పొలాలకు వరదముప్పు లేకుండా శాశ్వత పరిష్కారం చూపాలి



**పాములపాడు రూరల్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్తః**
భవనాశి పరివాహక పొలాలకు ప్రతిసంవత ్సరం వరద వచ్చి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వైసీపీ మండల కన్వీనర్ టి నాగరాజు, చెలిమిల్ల సర్పంచ్ కోట్ల చంద్రారెడ్డి, వైసీపీ నాయకులు మాలిక్ బాషా, శేఖర్, శేషు, లింగస్వామిలు రైతులతో కలిసి తహశీల్దార్ సుభద్రమ్మకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ వరదరాజ స్వామి ప్రాజెక్టు నుండి ఈసంవత ్సరం గేట్లు తెరవడంతో నీళ్లు అధికంగా వచ్చి భవనాశి నది పరివాహక పొలాలు పాములపాడు, చెలిమిల్ల, ఇస్కాల, యర్రగూడూరు గ్రామాల పొలాలు సుమారు 1800 ఎకరాలు నీటిమునిగి తీవ్రంగా నష్టపోయారని రైతులకు వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా భవనాశి నది వెడల్పుచేసి వరదరాకుండా ఎస్ఆర్ఎంసిలోకి నీటిని పోయేవిధంగా ఇన్‌లెట్ ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార ్యక్రమంలో వివిధ గ్రామాల వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించండి

: తహసిల్దార్ కు వినతిపత్రం అందించిన విశ్వహిందూ పరిషత్ కమిటీ సభ్యులు



**పెద్దకడబూరు సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన పెద్దకడబూరులో చత్రపతి శివాజీ నూతన విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని విశ్వహిందూ పరిషత్ కమిటీ సభ్యులు మండల తాసిల్దార్ గీత ప్రియదర్శనకు సోమవారం వినతిపత్రం అందజేశారు సందర్భంగా కమిటీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి కార్యదర్శి వినోద్ కుమార్ రెడ్డి సురేష్ రెడ్డి మాట్లాడుతూ హిందువుల ఆరాధ్య దైవం చత్రపతి శివాజీని ఆయన దేశానికి ఎన్నో సేవలు చేశారని శివాజీ విగ్రహాన్ని చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కృష్ణ మంజునాథ్ రామాంజనేయులు వీరాంజనేయులు లింగన్న శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

## దొమ్మరి కులాన్ని జిఓ నం.1793 ద్వారా గిరి బలిజగా మార్పుచేసినట్లు తెలిసింది



**అవుకు రూరల్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్తః** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దొమ్మరి కులాన్ని జిఒ నం.1793 ద్వారా గిరి బలిజగా మార్పుచేసినట్లు తెలిసిందని బలిజ సంఘం నాయకులు పోతుల మురళీ పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దొమ్మరి కులాన్ని గిరి బలిజగా మార్పుచేసే నిర్ణయాన్ని వెనక్కుతీసుకోవాలన్నారు. వేరే కులాలకు బలిజ అనే పేరు చేర్చడం ద్వారా మా బలిజ కులస్థుల మనోభావాలు దెబ్బతింటున్నాయని ప్రభుత్వం ఈ సమస్య గురించి పునరాలోచించి నిర్ణయం మార్చుకుంటే బాగుంటుందని లేదంటే రాష్ట్రవ్యాప్తంగా బలిజ, వెలగా కులస్థులందరం కలిసి పార్టీలకతీతంగా అందోళనలు చేపట్టాల్సి వస్తుందన్నారు.

## ఉల్లిపంటలో జాగ్రత్తలు తీసుకోవాలి



**కొత్తపల్లె, సెప్టెంబర్ 22, ప్రభాతవార్తః** అధిక వర్షాలకు ఉల్లి పంట దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్యానశాఖ అధికారి చందన రైతులకు సూచించారు. ఆమె సోమవారం మండల పరిధిలోని ఎదురుపాడు గ్రామంలో సాగుచేస్తున్న ఉల్లి పంటలను పరిశీలించారు. అధిక వర్షాలు కోత సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ త్వరపడి ఏవరు ఉల్లి పంటను దున్నేయవద్దని పంట కొంతవరకు ఉంచుకుంటే ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. ఉద్యానపంటలు వేసే రైతులందరు తప్పనిసరిగా రైతు సేవా కేంద్రంలో పంట నమోదుచేయించుకోవాలన్నారు. రైతుల తప్పకుండా డ్రిప్ ద్వారా ఉల్లిపంట సాగుచేయాలన్నారు. ఈకార్యక్రమంలో రైతుసేవా కేంద్ర సిబ ్బంది విజయ్, రైతులు పాల్గొన్నారు.

## దేవదాయభూములను కాపాడండి: యం.పి.పి

**క్రిష్ణగిరి, సెప్టెంబర్22, ప్రభాతవార్త**



దేవదాయ భూములను కాపాడలని క్రిష్ణగిరి మండల యం.పి.పి కంగాటి వెంకటరామిరె డ్డి అన్నారు.సోమవారం రోజు దేవదాయశాఖ సూపరెండెంట్ గారిని కలిసి కోయిలకొండ గ్రామంలో ఈశ్వరస్వామి భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని వినతిపత్రంలో పెర్కొన్నారు.క్రిష్ణగిరి మండలంలోని కోయిలకొండ గ్రామంలో 457సర్వేనెంబర్‌లో 15.40 ఎకరములలో ఈశ్వరస్వామి మాన్యం భూమి కలదు 2002లో దేవాదాయశాఖ నుంచి 6 ఎకరములను1,80,000రూపాయలకు కొనుగోలు చేసి మోడల్‌కాలనీని నిర్మించారు.9.40 ెఎకరముల భూమి మిగిలింది.ఈభూమిలో అధికారంలో ఉన్న నాయకులు 2ఎకరములు ప్లాట్లు చేసి కొట్టాయలనిచూస్తున్నారు. దీనిని అడ్డుకొని దేవాలయ భూములు అన్యాక్రాంతం కాకుండ కాపాడలని దేవాదాయశాఖ సూపరెండెంట్‌కు వినతిపత్రం సమర్పించారు.

## ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన మొక్కజొన్న రైతులను ఆదుకోవాలి

-ఎపి రైతుసంఘం




**రుద్రవరం, సెప్టెంబరు 22, ప్రభాతవార్త :**
మండలకేంద్రమైన రుద్రవరంలో ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటుచేసి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ప్రకారం క్వింటా రూ.2,400కు ప్రభుత్వం కొనుగోలు చేసి మొక్కజొన్న రైతాంగాన్ని ఆదుకోవాలని ఎపి రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి.రామచంద్రుడు, మండల సంఘం అధ్యక్షులు టి.గురెడ్డి, సహాయకార్యదర్శి హుసేన్‌బాషలు కోరారు. సోమవారం వారు మాట్లాడుతూ ఎకరాకు రూ.30నుంచి 35వేల రూపాయలు పెట్టుబడిపెట్టి కౌలుకు ఎకరాకు రూ.22వేలు చెల్లించి ఆరుగాలం కష్టపడి మొక్కజొన్న పండిస్తే కోత దశకు వచ్చినతర్వాత కల్లంలో ఆరబెట్టుకునే సమయంలో తీవ్రమైన వర్షాలతో పంటదెబ్బతిని ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోతున్నామని, మధ్యదళారులంతా సిండికేట్‌గా ఏర్పడి రైతుల అవసరాలను ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని తక్కువ ధరకు క్వింటాలు రూ.2వేలకు లోబడి కొనుగోలు చేస్తూ మోసం చేస్తున్నారని, ఓట్లువేసి గెలిపించుక్ను పాలకులు నిర్లక్ష్యం వహిస్తూ మద్దతు ధరల చట్టాలు చేయటం తప్ప వాటిని అమలు చేయడం మరిచారన్నారు. రుద్రవరం మండలంలో 10వేల ఎకరాలు పైబడి మొక్కజొన్న సాగుచేసి కోతదశ ప్రారంభమైనా ప్రభుత్వం కొనుగోలు కేంద్రం ఏర్పాటుచేయకపోవడం సిగ్గుచేటని, రాష్ట్రప్రభుత్వం ఆలస్యం చేయకుండ వెంటనే మండలకేంద్రంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటుచేసి మద్దతు ధర ప్రకారం రైతుల వద్ద ఉన్న మొక్కజొన్నలను కొనుగోలు చేసి ఆదుకోవాలని ఎపి రైతుసంఘం నాయకులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ముకుందాపురం, ముత్తలూరు, నరసాపురం గ్రామాల రైతులు వెంకటేశ్వర్లు, నరసింహుడు, నాగశేఖర్, నరసింహారెడ్డిలు పాల్గొన్నారు.

## స్వస్త్ నారీ సశక్త్ పరివార్ యూ పి హెచ్ ఎర్రబురుజుడాక్టర్ తేజస్విని




**కర్నూల్ హాస్పిటల్ సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :**
ఉదయం ఎర్రబురుజు పట్టణప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో"స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం" భాగంగా డెమో శ్రీనివాసులు శెట్టి పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారని తెలిపారు ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ నెల 17 వ తేదీ నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు ఆరోగ్యవంతమైన మహిళా -శక్తివంతమైన కుటుంబం అనే నినాదంతో సమగ్ర ఆరోగ్య సేవా కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఎంసిపి కార్డులను సద్వినియోగం చేసుకవడం పై ఆరోగ్య సిబ్బంది ద్వారా బాలింతలు, గర్భిణీలకు అవగాహన కలిగించాలని , ఎంసిపి కార్డు ద్వారా గర్భిణీ ప్రసవం వరకు తీసుకోవలసిన జాగ్రత్తలు, శిశువుకు సకాలంలో అందించాల్సిన టీకాలపై అవగాహన యేర్పడుతుందని తెలిపారు. అప్పుడే జన్మించిన శిశువు నుంచి ఐదేళ్లలోపు చిన్నారుల వరకు సాధరణంగా వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉంటుంది దీంతో ఆ చిన్నారులకు ఇన్ఫెక్షన్ సోకే అవకాశం ఉంటుంది, వీటిని అధిగమించాడానికి నిర్ణీత సమయానికి టీకాలు వేయించుకునేలా ఈ కార్డ్ ను రూపొందించినారు. ఈ కార్యక్రమములో వైద్యాదికారి డాక్టర్. తేజశ్విని గ, డిప్యూటీ డెమో చంద్రశేఖర రెడ్డి వైద్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడు జిఎస్టీ గురించి తెలుసుకోవాలి

- రిజిస్ట్రార్ డా.జి శ్రీనివాస్



**కర్నూలు విద్య, సెప్టెంబర్ 22, ప్రభాతవార్తః**
ప్రతి పౌరుడు జిఎస్టి గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని క్లస్టర్ యూనివర్శిటి రిజిస్ట్రార్ డా.జి శ్రీనివాస్ పేర్కొన్నారు. యూనివర్శిటి పరిధిలోని సిల్వర్ జూబ్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్థశాస్త్ర శాఖ ఆధ్వర్యంలో భారత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలుచేయబోతున్న నూతన జిఎస్టి (జిఎస్టి-2.0) ప్రభావం భారత ఆర్థికవ్యవస్థపై ఏవిధంగా ఉంటుంది అనే అంశంపై అధ్యాపక ఉపన్యాసం సోమవారం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి క్లస్టర్ యూనివర్శిటి రిజిస్ట్రార్, సిల్వర్ జూబ్లి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ సెప్టెంబర్ 22వ తేది నుండి అమలు కాబోతున్న నూతన జిఎస్టి స్లాబుల గురించి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పిస్తున్న ఆర్థశాస్త్రశాఖను అభినందిస్తు ప్రతివిద్యార్థి తాము చదువుకునే రోజుల నుంచే ప్రభుత్వం విధించే పన్నులపై అవగాహన కలిగివుండడం ఎంతైనా అవసరం అన్నారు. ఈ నూతన జిఎస్టి విధానంలో ఏ ఏ రంగానికి ఎంత ప్రయోజనం చేకూరుతుందన్న విషయాన్ని తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.బి ఆర్ ప్రసాద్‌రెడ్డి, అర్థశాస్త్ర అధ్యాపకులు డా.ఎస్ సవితాదేవి, చరిత్ర అధ్యాపకులు డా.ఎం నాగ అరుణ్, వాణిజ్యశాఖ అధ్యాపకులు డా.డి శ్రీనివాసులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలూరు-పెద్దహోతూరు రోడ్డుకు మరమ్మతు పనులు చేపట్టాలి

- సీపీఎం నాయకుల డిమాండ్



**ఆలూరు, సెప్టెంబరు22, ప్రభాతవార్త;**
ఆలూరు నుంచి పెద్దహోతూరు వరకు గుంలమయంగా మారిన రోడ్డుకు మరమ్మతు పనులను వెంటనే చేపట్టాలని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం కర్నూలుకు వెళ్తున్న సందర్భంగా గుంతలమయంగా మారిన రోడ్లు చూసి అక్కడే పార్టీ కార్యకర్తలతో కలిసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది అధిక వర్షాల వల్ల రోడ్లు పూర్తిగా దెబ్బతినా న్నయని, ఆలూరు నుంచి పెద్దహోతూరు రోడ్డు అయితే మరీ ఘోరంగా ఉందన్నారు. ఆర్అండ్‌బి అధితకరులు జిల్లాలో ఉన్నారా లేదా అని ప్రశ్నించారు. పెద్దహోతూరు నుంచి ఆలూరు వరకు మోకాళ్లలోతు గుంతల వల్ల వాహనదారులు చాలామంది కిందపడి చనిపోయారన్నారు. కొంతమందికి గాయాలు కూడా అయ్యాయన్నారు. ఇప్పటికైనా ఆదోని డివిజన్ ఆర్అండ్‌బి అధిాఆరులు కళ్లు తెరిచి ఆలూరు-పెద్దహోతూరు రోడ్డుకు మరమ్మతు పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ ఆలూరు ప్రాంతీయ కార్యదర్శి పి.హనుమంతు, సీనియర్ నాయకులు కె.పి.నారాయణస్వామి, వెంకటేశ్వర్లు, విఠల్, బాలకృష్ణ, మధురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎంల్ నాయకులు తిక్కన్నకు నివాళులు



**నంద్యాల, సెప్టెంబరు 22, ప్రభాతవార్త**
విప్లవోద్యమ కార్మికనేత, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసి రాష్ట్ర నాయకులు ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యదర్శి తిక్కన్న మూడవ వర్ధంతిని పురస్కరించుకుని నంద్యాల పట్టణంలోని జానారెడ్డి కార్యాలయం నందు సోమవారం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు రాష్ట్రఅధ్యక్షులు ఎస్ఎండి.రఫీ మాట్లాడుతూ తిక్కన్న జీవితం ఉద్యమానికి అంకితమని కొనియాడారు.బాల్యం నుంచి కార్మికుల హక్కుల కోసం పోరాటాలు జరిపారన్నారు. కార్మికుల హక్కుల కోసం జరిగిన అనేక పోరాటాల్లో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. 2022 సెప్టెంబరు 22న అనారోగ్యంతో తిక్కన్న మృతిచెందారన్నారు. ఆయన లేని లోటు తీరనిదన్నారు. ప్రజలు, కార్మికులు, రైతులు, విద్యార్థుల కోసం ఉద్యమాలు చేశారని కొనియాడారు. అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం 64 కేంద్రప్రభుత్వ రంగసంస్థలను మూసివేసిందని విమర్శించారు.రాష్ట్రవిభజన హామీలు అమలు కాకపోయినా ఆంధ్రకు అన్నివిధాలా అన్యాయం జరుగుతున్నా పట్టింపులేదన్నారు. మేధావులు, రచయితలపై ఉపా,దేశద్రోహం వంటి చట్టాలను అమలు చేస్తూ తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారన్నారు. ఇటువంటిపరిస్థితుల్లో ప్రజల పక్షాన నిలబడి పోంటాలు చేసే క్రమంలో తిక్కన్న మరణం ప్రజానీకానికి తీరని నష్టంగా భావిస్తున్నామన్నారు. కార్మికవర్గ విముక్తికోసం పోరాడటమే తిక్కన్నకు నిజమైన ఘన నివాళి అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు షాహిద్, బాలాజీ, వినయ్, యుగంధర్, కృష్ణ, రసూల్, మహమ్మద్‌ఖాజా, తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీఎంబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయాలి

**చాగలమర్రి,సెప్టెంబరు 22, ప్రభాతవార్త**



ఫీజు రీఎంబర్స్‌మెంట్ నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని వాసవీ డిగ్రీకళాశాల యాజమాన్యం డిమాండు చేశారు. సోమవారం చాగలమర్రి పట్టణంలోని వాసవీ డిగ్రీకళాశాల కరస్పాండెంట్ రఘురాం ఆధ్వర్యంలోఒక్కరోజు స్వచ్ఛంధంగా బంద్ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 16నెలల నుంచి 6విడతలు ఫీజు రీఎంబర్స్‌మెంట్ నిధులు, 7వ విడత నిధులు రావాల్సి ఉందన్నారు. ట్యూషన్‌ఫీజు, రీఎంబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని స్వచ్ఛంధంగా బంద్ పాటించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిగ్రీకళాశ్రాల కార్యదర్శి బొడ్డుపుల్లారెడ్డి, ప్రిన్సిపాల్ ముల్లాషాబుద్దీన్, అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## స్వస్తనారీ స్వశక్త్ పరివార్ అభియాన్లో మరింత ఆరోగ్యం



**కొత్తపల్లె, సెప్టెంబర్ 22, ప్రభాతవార్తః** స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ ఆరోగ్యశిబిరాలతో మహిళలకు మరింత ఆరోగ్య రక్షణ కలుగుతుందని ప్రొగ్రామ్ అధికారి కాంతరావు నాయక్, 104 సంచార చికిత్స ప్రొగ్రామ్ ఆఫీసర్ జగదీష్ చంద్రారెడ్డిలు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో స్వస్తనారీ స్వశక్త్ పరివార్ కార్యక్రమాన్ని వైద్యురాలు దీపానాగవేణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, కౌమారదశ బాలికలలో రక్తహీనతను గుర్తించి వారికి మెరుగైన వైద్యం అందించాలన్నారు. అదేవిధంగా మహిళల్లో గర్భాశయ ముఖద్వార, ఛాతి, నోటి క్యాన్సర్ పట్ల జాగ్రత్తలు పాటించాలన్నారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఈవ్యాధుల బారినపడకుండా ఉండవచ్చన్నారు. టీబీ వ్యాధి గ్రస్థులకు పౌష్టికాహార కిట్లను పంపిణి చేశామన్నారు. ఈకార్యక్రమంలో మహిళలకు ఆత్మకూరు సిహెచ్ జనరల్ సర్జన్ ప్రసన్నలక్ష్మి క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి, వైద్యులు గుల్బాష, మహమ్మద్ బేగ్, ఎంపీడిఓ మేరి, జడ్పీటిసి సోమల సుధాకర్‌రెడ్డి, ఐసిడిఎస్‌సూపర్‌వైజర్ నాగేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

